Hindustan
BIOSCIENCES LTD

To

Date: 04-02-2025

BSELimited,
Listing Complaince
Phiroze JeeJeebhoy Towers,
Dalal Street, MUMBAI – 400 001.

Sir,

Sub: Intimation about publication of un-audited results for quarter ended 31st December 2024
Ref: Our Scrip code 532041

*******

Dear Sir,

We hereby inform you that pursuant to Regulation 47 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the un-audited financial results of the Company for the quarter ended December 31, 2024 were published by the company on 01-02-2025 in The Business Dairy (in English language) and 01-02-2025 in The Praja Palana (in Telugu language) newspapers.

A copy of same is enclosed herewith.

This intimation shall also be available on the Company's website at www.hindustanbiosciences.in.

Kindly take the above information on record and acknowledge the receipt.

Thanking you,

Yours faithfully,
For **Hindustan Bio Sciences Limited**

VENKATA RAMA MOHAN RAJU JAMPANA
Digitally signed by VENKATA RAMA MOHAN RAJU JAMPANA Date: 2025.02.05 12:14:49 +05'30'

Hindustan Bio Sciences Limited Hyderabad

Venkata Rama Mohan Raju Jampana
Managing Director
(DIN: 00060800)

**HINDUSTAN BIOSCIENCES LTD.**
#31, Sagar Society, Road No. 2,
Banjara Hills, Hyderabad - 500 034, INDIA.
+91 40 23555161 / 23555181
pharma.hindustanbio@gmail.com
www.hindustan.bio
CIN : L26942TG1991PLC013564


## దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ గా ఎన్ వెంకటేశ్వర్ నాయక్ భాద్యతలు స్వీకరణ



కుత్బుల్లాపూర్, జనవరి (ప్రజా పాలన) : దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ గా ఎన్ వెంకటేశ్వర్ నాయక్ గురువారం భాద్యతలు స్వీకరించారు. గతంలో భూదాన్ పోచంపల్లి కార్యాలయం లో పని చేసిన అయన బదిలీపై దుండిగల్ మున్సిపల్ కార్యాలయంకు వచ్చారు. ఇప్పటివరకు దుండిగల్ మున్సిపాలిటీలో విధులు నిర్వహించిన కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు జిహెచ్ఎంసి కి బదిలీ అయ్యారు,నూతన బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ ను మాజీ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు శాలువాతో సత్కరించారు.

## ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

**మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్**



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి):ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీడీ నుంచి బీసీ ఏలోకి మారుస్తామన్న హామీతో పాటు ఇతర హామీలను తక్షణమే నెరవేర్చాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అమీర్పేట లో ని ఓ హొటల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, రాష్ట్ర నాయకులు తలారి మల్లేశం పెద్ది విజయ్ కుమార్ బల్ల సత్తయ్య నందుల వరలక్ష్మి యాదయ్య బొక్క శీను తదితరులు హాజరై ప్రసంగించారు. ముదిరాజ్ మహాసభ ఏర్పాటు, సాధించిన విజయాలు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తమ న్యాయమైన అకాంక్ష బి సి ఏ లోకి మార్చేందుకు జీవో నెంబర్ 15 తీసుకువచ్చారని తెలిపారు. కాగా కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఆ కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లిందని చెప్పారు. సమగ్ర విచారణ అనంతరం సుప్రీంకోర్టు రాష్ట్ర పరిధిలోని ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ హామీ ఇచ్చినందునే తమ సామాజిక వర్గ ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు పలికారని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు యువత అవకాశాలు కోల్పోతుందని అన్నారు. కోకాపేటలో గత ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణాలకు సైతం సహకరించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నెలరోజుల పాటు ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ లకు వినతి పత్రాలు అందజేస్తామని చెప్పారు. రానున్న బడ్జెట్ సమావేశాలలో ఈ అంశంపై చట్టసభల్లో చర్చించాలని సీఎంకు విన్నవిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ప్రత్యక్ష కార్యచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు

## పాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి.



వైరా జనవరి 31 (ప్రజా పాలన): వైరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దుర్గ తో కలిసి సందర్శించారు.మాహత్మ గాంధీ జయంతి సందర్భంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్న కుష్టు వ్యాధి సర్వే వివరాలను వైద్య సిబ్బందిని ఆశ వర్కర్లను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవలు గురించి సిబ్బందితో చర్చించారు.ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పులు జరిగేటట్లు చూడాలని , సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకట్ రమణ మలేరియా, డెంగ్యూ, బోదకాలు వ్యాధుల కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య విధాన పరిషత్ మరియు హెూమియో వైద్యశాలను సందర్శించి సిబ్బందిని పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ టి. ఉదయలక్ష్మి , సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకల నిర్వహణ.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



మంచిర్యాల బ్యూరో, జనవరి 31, ప్రజాపాలన (.నిర్మల్ జిల్లా) వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సాధ్యమే ..: బి.మనోహర్ రెడ్డి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి పుట్టేవాడు గిట్టడం తప్పదు అన్నట్లు ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సాధ్యమే అని తాండూర్ శాసనసభ్యులు బి మనోహర్ రెడ్డిఅన్నారు. ఎస్ వి ఆర్ గార్డెన్ లో జరిగిన ఎంఈఓ పదవి విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రుల తర్వాత గౌరవించేది ఉత్పత్తి వృత్తి అని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని నా మదర్, మా తల్లి కూడా ఉపాధ్యాయులు రాలేనని, దయ వృత్తి గౌరవమైనదని తాండూర్ మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డిఅన్నారు. పి ఆర్ టి యు జిల్లా నాయకులు వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో వైయస్సార్ రా జశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పదవిలో ఉన్నపుడు, పొందిన పదవీ విరమణ పొందిన రోజు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం వచ్చే అన్ని నిధులు సౌకర్యాలు వచ్చాయని అన్నారు. అలస్యం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఎంఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చేయడం ఎంతో ఆనందించదగ్గ విషయమని మండల అభివృద్ధి మండల విద్యాధికారిగా సేవలందించడం భార్య బంధువులు అందరూ సహకరించాలని ఆయన చెప్పారు.

కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, తాండూర్ సీనియర్ నాయకుడు సంపత్ కుమార్, దారాసింగ్, మాజీ కౌన్సిలర్ సోమశేఖర్, అయా గ్రామాల ఉపాధ్యాయులు పిఆర్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమమునంతరం ఎంఈఓ శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, సీఈవో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అయా పార్టీల నాయకులు ప్రజా నిధులు సన్మానించారు.


## హిందుస్థాన్ బయో సైన్సెస్ లిమిటెడ్

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ కాని ఫలితాల వివరణ పట్టిక**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | ముగిసిన మూడు నెలలు 31.12.2024 (ఆడిట్ కానిది) | ముగిసిన మూడు నెలలు 30.09.2024 (ఆడిట్ కానిది) | ముగిసిన మూడు నెలలు 31.12.2023 (ఆడిట్ కానిది) | ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2024 (ఆడిట్ కానిది) | ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2023 (ఆడిట్ కానిది) | ముగిసిన సం॥ 31.03.2024 (ఆడిట్ చేసినది) |
|---|---|---|---|---|---|---|---|
| 1. | వ్యాపార పనులు జరిపి పొందిన ఆదాయము | | | | | | |
| | ఎ) వ్యాపార పనులు జరిపి పొందిన ఆదాయము | - | - | 32.22 | 42.20 | 63.97 | 102.88 |
| | బి) ఇతర ఆదాయము | - | - | 1.46 | 0.00 | 2.46 | 2.40 |
| | మొత్తం ఆదాయము (1) | - | - | 33.68 | 42.20 | 66.42 | 105.28 |
| 2. | ఖర్చులు | | | | | | |
| | ఎ) వినియోగించిన మెటీరియల్ వ్యయం | - | - | - | - | - | - |
| | బి) స్టాక్ - ఇన్- ట్రేడ్‌లో కొనుగోలు | - | - | 20.47 | 25.71 | 40.95 | 64.25 |
| | సి) పూర్తి అయిన వస్తువుల జాబితాలో మార్పులు, స్టాక్ ఇన్ వర్తకం మరియు కార్యక్రమంలో మార్పులు | - | - | - | - | - | - |
| | డి) ఉద్యోగుల మేలుకై చేసిన ఖర్చులు | 3.26 | 3.01 | 3.01 | 9.63 | 11.98 | 14.56 |
| | ఇ) ఫైనాన్స్ ఖర్చులు | 0.01 | 0.05 | 0.11 | 0.09 | 0.30 | 0.37 |
| | ఎఫ్) అమ్మకాలకై చేసిన ఖర్చులు | 0.00 | 0.34 | 0.63 | 0.09 | 1.26 | 1.32 |
| | జి) తరుగుదల మరియు అమార్టైజేషన్ ఖర్చులు | 0.03 | 0.03 | 0.13 | 0.09 | 0.40 | 0.68 |
| | హెచ్) ఇతర ఖర్చులు | 0.84 | 1.59 | 2.41 | 7.57 | 10.23 | 18.76 |
| | మొత్తం ఖర్చులు (2) | 4.14 | 5.02 | 26.77 | 43.18 | 65.11 | 99.94 |
| 3. | అసమాన్య మరియు అసాధారణ ఐటంలకు మరియు పన్నుకు ముందు లాభం / (నష్టం) మరియు పన్ను (1-2) | (4.14) | (5.02) | 6.91 | (0.98) | 1.31 | 5.34 |
| 4. | అసాధారణ అంశాలు | - | - | - | 0 | 0 | - |
| 5. | లాభం / (నష్టం) పన్ను ముందర (3-4) | (4.14) | (5.02) | 6.91 | (0.98) | 1.31 | 5.34 |
| 6. | పన్ను ఖర్చులు | | | | | | |
| | ఎ. ప్రస్తుత పన్నులు | - | - | - | - | - | - |
| | బి. గత సంవత్సరం పన్నులు | - | - | - | - | - | - |
| | బి. వాయిదా వేసిన పన్నులు | - | - | - | - | - | 0.43 |
| 7. | సామాన్య కార్యకలాపాల ద్వారా పొందిన లాభాలు /(నష్టాలు) (5-6) | (4.14) | (5.02) | 6.91 | (0.98) | 1.31 | 5.77 |
| 8. | లాభం /(నష్టం) కార్యకలాపాలు నిలిపివేయబడిన వాటికి | - | - | - | - | - | - |
| 9. | నిలిపివేయబడిన కార్యకలాపాల పన్ను ఖర్చులు | - | - | - | - | - | - |
| 10. | నిలిపివేయబడిన కార్యకలాపాల ద్వారా లాభం / నష్టం (8-9) | - | - | - | - | - | - |
| 11. | ఆ సమయంలో లాభం / (నష్టం) (7+10) | (4.14) | (5.02) | 6.91 | (0.98) | 1.31 | 5.77 |
| 12. | ఇతర సమగ్ర ఆదాయం | | | | | | |
| | ఎ) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడని అంశాలు | - | - | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించని వస్తువులకు సంబంధించిన ఆదాయపు పన్ను | - | - | - | - | - | - |
| | బి) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడిన అంశాలు | | - | - | | | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడిన వస్తువులకు సంబంధించిన ఆదాయపు పన్ను | - | - | - | - | - | - |
| 13 | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (11+12) (కాలానికి లాభం (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం కలిగి ఉంటుంది) | (4.14) | (5.02) | 6.91 | (0.98) | 1.31 | 5.77 |
| 14 | పెయిడ్ అప్ ఈక్విటీ కాపిటల్ (ప్రతి వాటా యొక్క ఫేస్ వ్యాల్యు రూ. 2/-) | 205.02 | 205.02 | 205.02 | 205.02 | 205.02 | 205.02 |
| 15 | ఇంతకుముందర అకౌంటింగ్ సంవత్సరపు బాలెన్స్ షీట్‌ను అనుసరించి మళ్ళీ విలువ కట్టిన నిల్వలను మినహాయించగా ఉన్నటువంటి నిల్వలు | | | | | | |
| 16 | వాటా ఒక్కింటికి పొందిన ఆర్జనలు | | | | | | |
| | ఎ. బేసిక్ | (0.04) | (0.05) | 0.07 | (0.01) | 0.01 | 0.06 |
| | బి. డైల్యూటెడ్ | (0.04) | (0.05) | 0.07 | (0.01) | 0.01 | 0.06 |
| 17 | ఆపరేషన్లు నిలిపివేయడానికి ఈక్విటీ వాటాకి ఆదాయాలు | | | | | | |
| | ఎ. బేసిక్ | - | - | - | - | - | - |
| | బి. డైల్యూటెడ్ | - | - | - | - | - | - |
| 18. | ఆపరేషన్లు నిరంతరంగా కొనసాగడానికి మరియు నిలిపివేయడానికి ఈక్విటీ వాటాకి ఆదాయాలు | | | | | | |
| | ఎ. బేసిక్ | (0.04) | (0.05) | 0.07 | (0.01) | 0.01 | 0.06 |
| | బి. డైల్యూటెడ్ | (0.04) | (0.05) | 0.07 | (0.01) | 0.01 | 0.06 |

గమనిక:
1. ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలు 30.01.2025న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో వారిచే పరిగణనలోనికి తీసుకొనబడినవి.
2. గత సంవత్సరపు అంకెలు అవసరమైన చోట రీగ్రూప్ చేయబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది :30-01-2025

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/- **జెవిఆర్ మోహన్ రాజు**
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)

